క్లుప్తంగా

వేణుమాధవ్‌కు అభినందనలు



పతకాలతో వేణుమాధవ్

గార: అంపోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విభిన్న ప్రతిభావంతుడు లబ్బ వేణుమాధవ్‌కు అభినందనలు వెల్లువెత్తాయి. ఇటీవల జిల్లా కేంద్రంలో జరిగిన క్రీడా పోటీల్లో షాట్‌పుట్‌లో ప్రథమ, పరుగు పందెంలో ద్వితీయస్థానాన్ని సాధించాడు. దృష్టిలోపాన్ని సైతం లెక్క చేయకుండా అత్యుత్తమ ప్రతిభ కనబరచిన వేణుమాధవ్‌ను ఎంపీపీ గొండు రఘురామ్, డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, సర్పంచ్ గొండు జయరాం, ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, లక్ష్మీనారాయణలు బుధవారం అభినందించారు.

అయ్యప్పస్వామికి అభిషేకాలు



అభిషేకాలు అందుకుంటున్న స్వామివారు

శ్రీకాకుళం కల్చరల్: బలగలోని అయ్యప్పస్వామి దేవాలయంలో బుధవారం సందర్భంగా స్వామి వారికి క్షీరాభిషేకాలు జరిగాయి. అర్చకులు దేవకొండ శంకర నారాయణశర్మ ఆధ్వర్యంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

9 నుంచి హ్యాపీనెస్ కార్యక్రమం

శ్రీకాకుళం కల్చరల్: ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో ఈ నెల తొమ్మిది నుంచి 14వ తేదీ వరకు హ్యాపీనెస్ కార్యక్రమాన్ని నగరంలోని ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో జరుగుతోందని ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ నంబాళ్ల కల్పన బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం ఆరు నుంచి ఎనిమిది, సాయంత్రం ఆరు నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు తరగతులు జరుగుతాయన్నారు. యోగాతోపాటు ప్రాణాయామం, ధ్యానం, సుదర్శనక్రియలో శిక్షణ ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు 95056 77388 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

పీఎన్ కాలనీలో ఎస్‌బీఐ ఏటీఎం ప్రారంభం



ఏటీఎంను ప్రారంభిస్తున్న ఎస్‌బీఐ అధికారులు

శ్రీకాకుళం అర్బన్: ఖాతాదారుల ప్రయోజనార్థం ప్రవేశపెట్టిన యోనో సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌బీఐ విశాఖపట్టణం ఏవో డిప్యూటీ జనరల్ మేనేజర్ పంకజ్‌కుమార్ అన్నారు. శ్రీకాకుళం నగరంలోని పీఎన్ కాలనీలో ఏర్పాటు చేసిన ఏటీఎంను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీకాకుళం నగరంలో మరికొన్ని ఏటీఎంలను త్వరలో ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ టీఆర్ఎం రాజు, సిబ్బంది శ్రీనివాసరావు, కిరణ్‌బాబు, విశ్రాంత ఉద్యోగులు పట్నాయక్, బంగార్రాజు పాల్గొన్నారు

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక



రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులతో హెచ్‌ఎం, పీడీ

లావేరు: రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు మండలంలోని వెంకటాపురం హైస్కూల్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారని హెచ్‌ఎం అరుణకుమారి బుధవారం తెలిపారు. హైస్కూల్‌లో విద్యార్థులను సర్పంచ్ బొంతు ఎల్లంనాయుడు, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ ఇటీవల శ్రీకాకుళంలో జరిగిన జిల్లా స్థాయి క్రీడలు పోటీల్లో శంబాన పూజిత, మీసాల దుర్గాభవానీ, మీసాల శ్రావణి అండర్ -14, 17 విభాగాల్లో (బాడ్మింటన్) ప్రతిభ కనబర్చారన్నారు. పీడీ సూర్యారావు, పీఎంసీ చైర్మన్ పాల్గొన్నారు.

15 నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పలు దేవాలయాల్లో ఈనెల 15 నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్టు కమిటీ సభ్యులు బుధవారం తెలిపారు. పాతశ్రీకాకుళంలోని సంతోషి మాత ఆలయంలో తొమ్మిది రోజులు ఉత్సవాలు జరుగుతాయని.. ఈ సందర్భంగా అమ్మవారికి నిత్యపూజలు, కుంకుమార్చనలు, సుహాసిని పూజలు, హోమాలు జరుగుతాయని అర్చకులు మోదుకూరి కిరణ్‌కుమార్ తెలిపారు.

సీఎం జగన్ లక్ష్యం

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్

రణస్థలం: ప్రజలంతా ఆరోగ్యంగా ఉండేందుకు గ్రామాల్లో ప్రజల ముంగిటకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్య సేవలందిస్తున్నారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని చిల్లపేటరాజం గ్రామ సచివాలయంలో పాతర్లపల్లి ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు కృష్ణచైతన్య ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యాక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్య ఖర్చులు రూ.వెయ్యిదాటితే ఆరోగ్యశ్రీ ద్వారా సామన్య ప్రజలకు సేవలందిస్తున్నామని తెలియజేశారు. అత్యవసర సేవల నిమిత్తం వైద్యం చేయించుకున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లబ్ధి చేకూర్చుతున్నామన్నారు. 291 మందికి ఆరోగ్య పరీక్షలు చేసినట్లు వైద్యుడు కృష్ణచైతన్య తెలిపారు. 17 మందికి రిమ్స్‌కు రిఫర్ చేశామన్నారు. 23 మందికి కళ్లద్దాలు అందజేశామన్నారు. పది మందికి శస్త్రచికిత్స నిమిత్తం జిల్లా కేంద్రానికి రిఫర్ చేశామన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, పార్టీ మండల అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష సద్వినియోగం చేసుకోవాలి

లావేరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని మురపాక-2 సచివాలయంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను పరిశీలించారు. మురపాక పీహెచ్‌సీల వైద్యులు సౌమ్య, జగదీష్, వైద్య సిబ్బంది 220 మందికి వైద్య తనిఖీలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె సురేష్ కుమార్, పంచాయతీ అధికారి విశ్వేరరావు, ఐసీడీఎస్ పీఓ ఝాన్సీరాం, సూపర్‌వైజర్ సుష్మిత, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ మీసాల సీతన్నాయుడు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, సర్పంచ్‌లు కలిశెట్టి భాస్కరరావు, కొన్ని సత్యం తదితరులు పాల్గొన్నారు.



రణస్థలం: చిల్లపేటరాజాంలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

ఆరోగ్య రంగంలో సంస్కరణలు

గార: రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య రంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చిందని ఎంపీపీ గొండు రఘురామ్ అన్నారు. బుధవారం అంపోలు-2 లింగాలవలస సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా మూడు విడతలుగా ఇంటి వద్ద సమాచార సేకరణ, వ్యాధి నిర్ధారణ, మ్యాపింగ్ వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 321 మంది రోగులు వైద్య పరీక్షలు జరిపించుకున్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, మండల ప్రత్యేకాధికారి బి.రమణమూర్తి, సర్పంచ్ గొండు జయరాం, ఎంపీడీవో సంజీవ రమణయ్య, వైద్యాధికారి పద్మావతి, ఎంపీటీసీ సభ్యులు ముద్దాడ గోవిందరావు, పాదిలాపు రామజోగి, కోట రామారావు, పెదలాపు శ్రీరాములు పాల్గొన్నారు.

340 మందికి వైద్య పరీక్షలు

శ్రీకాకుళం రూరల్: రాగోలు గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. 340 మందికి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు పరీక్షలు నిర్వహించారు. వీరిలో మహిళలు 167 మంంది, పురుషులు 173 మంది ఉన్నారు. అలాగే నేత్ర చికిత్సలు 76 మందికి చేయగా.. కంటి వెలుగు కింద కళ్లద్దాలను 31 మందికి అందించారు. తహసీల్దార్ ఎస్.వెంకట్రావు, ఈవోపీఆర్డీ రమేష్, వైఎస్సార్‌సీపీ జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనువాసరావు, జెడ్పీటీసీ సభ్యురాలు రుప్ప దివ్య, మండల పార్టీ అధ్యక్షుడు చిట్టి జనార్దనరావు, స్థానిక సర్పంచ్ గేదెల శంగల్వరావు, మాజీ సర్పంచ్ యజ్జల గురుమూర్తి, పంచాయతీ సెక్రటరీ తిరుమలదేవి, శారదస్కూల్ కరస్పాండెంట్ శాంతారావు పాల్గొన్నారు.



లావేరు: మురపాకలో పౌష్టికాహార స్టాళ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

ప్రజారోగ్యమే లక్ష్యం

ఎచ్చెర్ల క్యాంపస్: ముద్దాడ గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజారోగ్యమే ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ప్రారంభించారు. వైద్య శిబిరాన్ని పరిశీలించారు. రోగులకు మందులు అందజేశారు. ఎంపీపీ చిరంజీవి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు, సర్పంచ్ ముద్దాడ శంకరరావు, తహసీల్దార్ టి.సత్యనారాయణ, వైద్యులు కిశోర్, దీప పాల్గొన్నారు.

చిలకపాలెంలో...

చిలకపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ప్రజలకు వైద్య పరీక్షలు చేశారు. ఇంటింటా సర్వే నిర్వహించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు డాక్టర్ కిశోర్ తెలిపారు.



గార: వైద్య పరీక్షలకు హాజరైన ప్రజలు



శ్రీకాకుళం రూరల్: కంటి పరీక్షలు చేస్తున్న వైద్యుడు



ఎచ్చెర్ల క్యాంపస్: ముద్దాడలో వైద్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

పేద ప్రజల ఉన్నతికి కృషిచేశాం



మాట్లాడుతున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

- మంత్రి ధర్మాన ప్రసాదరావు
- వమరవల్లిలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

గార: పేద ప్రజల ఉన్నతికి కృషి చేయడంతోపాటు నాలుగేళ్లలో ఎన్నో పనులు చేశామని రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. వమరవల్లి పంచాయతీలో ఎంపీపీ గొండు రఘురామ్ అధ్యక్షతన బుధవారం సాయంత్రం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ధర్మాన మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇంతవరకు ఏమి చేసాం. ఇంకా ఏమి చేయాలో తెలుసుకోవడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. గతంలో సంక్షేమ పథకాల కోసం ప్రజలు విసిగి వేశారిపోయే పరిస్థితి ఉండదన్నారు. ఇప్పుడు పథకాల అమలు విషయంలో పైసా లంచం తీసుకోకుండా ఇంటివద్దకే చేరువ చేస్తున్నామన్నారు. సంక్షేమ పథకాల వర్తింపు కోసం ఎవ్వరి రికమండేషన్ అక్కర్లేదని, అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలను అందివ్వడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. గత ప్రభుత్వంలో పథకం అందాలంటే జన్మభూమి కమిటీ సభ్యులు తన ఇంటిపని, వ్యవసాయం పని చేసేవారి, లేదా జెండాలు తగిలించుకున్నవారికి మాత్రమే అందించేవారని వ్యాఖ్యానించారు. ప్రస్తుత సర్కార్ హయాంలో విద్యా విధానంలో అనూహ్య మార్పులు వచ్చాయన్నారు. పిల్లలందరూ ఇంగ్లిషు మీడియంలో చదువుతున్నారన్నారు. వైద్యంలో కూడా సమూల మార్పులు జరిగాయన్నారు. ఇవన్నీ పనులు జరిగాయంటే మీరు గెలిపించిన ప్రభుత్వం ఉండటం వలనే సాధ్యమయిందన్నారు. టీడీపీ కార్యకర్త ఇంటికి వచ్చి అన్ని బాగున్నాయని, ధరలు మాత్రం పెరిగిపోయాయని చెబుతాడని దీన్ని నమ్మవద్దన్నారు. ఎందుకంటే మన రాష్ట్రమే కాదని, అన్ని రాష్ట్రాల్లో కూడా ధరలు పెరిగాయన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరలుంటాయన్నారు. గతంలో అప్పులన్నీ తీర్చేస్తానని చెప్పిన చంద్రబాబు తీరా అధికారంలోకి వచ్చాక డ్వాక్రా రుణాలను చెల్లించక ఇబ్బందులు పడిన సంగతి మహిళలు మరిచిపోవద్దన్నారు. పంచాయతీ పరిధి హుకుంపేట రోడ్డు పనులు త్వరలోనే ప్రారంభిస్తామని.. సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు చేకూరిన లబ్ధికి సంబంధించిన బుక్‌లెట్లను మంత్రి ధర్మాన అందజేశారు.

చట్టం ముందు అందరూ సమానమే

ప్రజాధనం దోచుకోవడం వలనే ఎవరైనా శిక్షలు అనుభవిస్తారని మంత్రి ధర్మాన అన్నారు. చట్టం తన పని తాను చేసుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి అరెస్టులు చేయిస్తున్నారని అంటున్నారని, తప్పు చేసినవారు సీఎం అయినా, మంత్రి అయినా ఒకటే అన్నారు. తప్పు చేసిన వారు శిక్ష అనుభవించాల్సిందేనని, చట్టం ముందు అందరూ సమానమే అన్నారు. అయ్యో, అయ్యో అని ఓట్లు వేయించుకోనుందుకు ఇవన్నీ చేస్తున్నారన్నారు. సానుభూతి కోసం డ్రామాలాడుతున్నారని ఎద్దేవా చేశారు. అందరూ చప్పుడు చేయండని చెబితే అందరూ గుట్టు చప్పుడుగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్ నాయుడు, కళింగ కోమటి కార్పొరేషన్ చైర్మన్ అందవరపు సూరిబాబు, సుగ్గు మధురెడ్డి, సుగ్గు లక్ష్మనరసింహాదేవి, డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, బొడ్డేపల్లి పద్మజ, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు పీస గోపి, నాయకులు వమరవల్లి ఉదయభాస్కరరావు, యాళ్ల నారాయణమూర్తి, కోట రామారావు, గుజ్జల అప్పలరాజు పాల్గొన్నారు.

స్కూల్‌గేమ్స్‌లో విద్యార్థుల జోరు



రాష్ట్రపోటీలకు ఎంపికై న బాలబాలికలతో ఉపాధ్యాయులు

శ్రీకాకుళం న్యూకాలనీ: స్కూల్‌గేమ్స్ పోటీల్లో వప్పంగి విద్యార్థులు సత్తాచాటారు. సెప్టెంబర్ 25 నుంచి 29 వరకు శ్రీకాకుళం జిల్లా కోడి రామ్మూర్తి స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఎంపిక పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వప్పంగిలో చదువుతున్న 16 మంది విద్యార్థినీ విద్యార్థులు జూడో, బాల్ బాడ్మింటన్, వాలీబాల్ అద్భుతమైన ఆటతీరును కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరితో పాటు ఫిజికల్ డైరెక్టర్లు బీహెచ్ మాధురి, పైడి సునీతలను బుధవారం పాఠశాల హెచ్‌ఎం టి.ఉమాకుమారి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

విజయగణపతికి దీపారాధన



దీపాలంకరణలో విజయగణపతి

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పాలకొండ రోడ్డులో ఉన్న విజయగణపతి ఆలయంలో స్వామివారికి అష్టోత్తర శత దీపారాధనలు బుధవారం జరిగాయి. అర్చకులు పెంట శ్రీధర్‌శర్మ, సూర్యనగేష్ శర్మల ఆధ్వర్యంలో స్వామివారికి భక్తులు దీపాలను వెలిగించారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: రాష్ట్రంలో మళ్లీ వచ్చేది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమేనని, ఈ విషయాన్ని అన్ని సర్వేలు స్పష్టం చేస్తున్నాయని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. కుశాలపురం బైపాస్ కూడలిలో బుధవారం పార్టీ శ్రేణులకు 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నియోజకవర్గంలో విజయవంతంగా పూర్తిచేశామన్నారు. ఇదే స్ఫూర్తితో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం విజయవంతం చేస్తామన్నారు. పేద ప్రజలుకు మేలు జరగాలన్నా.. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా.. ఉచిత విద్య, వైద్యం పేదలకు అందాలన్నా మళ్లీ సీఎంగా వైఎస్ జగన్ కావాలన్నారు. ప్రతి పక్షాలు తప్పుడు ప్రచారం తిప్పికోట్టాలని, ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరించాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. గడపగడపకు విజయోత్సవ బ్రోచర్లు విడుదల చేశారు. ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రౌతు శంకరరావు, ఎస్ఎంపురం పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, పార్టీ మండల అధ్యక్షుడు ముద్దాడ శంకరరావు, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి కంది నాని, జేసీఎస్ కన్వీనర్ మూగి శ్రీరాములు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

సుభద్రాపురంలో..

లావేరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని సుభద్రాపురం గ్రామం వద్ద బుధవారం ఆంధ్రప్రదేశ్‌కు సీఎం జగనే ఎందుకు కావాలి అనే అంశంపై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం విజయోత్సవ బుక్‌లెట్లను మండల నాయకులుతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి కంది నాని, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ మీసాల సీతన్నాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, ప్రధాన కార్యదర్శి దేశెట్టి తిరుపతిరావు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు షేక్‌చాన్‌బాషా, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బొంతు సూర్యనారాయణ, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు గొర్లె అప్పలనాయుడు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, లావేరు పీఏసీఎస్ అధ్యక్షుడు బి.చిన్నారావు, వైస్ ఎంపీపీలు లుకలాపు శ్రీనివాసరావు, అలుపున నారాయణరెడ్డి, ఏపీ అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కింతలి రమేష్‌బాబు, ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షుడు జగ్గురోతు తవిటినాయుడు, ఎం.విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



ఎచ్చెర్ల క్యాంపస్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



లావేరు: గడపగడపకు విజయోత్సవ బుక్‌లెట్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

- నగరపాలక సంస్థ కమిషనర్ ఓబులేసు

శ్రీకాకుళం అర్బన్: మారుతున్న ఆహారపు అలవాట్లు మనిషి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని.. అందువలన ఎక్కడైనా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లయితే వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో స్థానిక నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో సన్‌రైజ్ హాస్పిటల్ సౌజన్యంతో బుధవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పొన్నాడ రవికుమార్ మాట్లాడుతూ.. ఆరోగ్యమే మహాభాగ్యం నినాదంతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సన్ రైజ్ హాస్పిటల్ డాక్టర్ బొడ్డేపల్లి సురేష్, సిబ్బంది సుమారు 300 మందికి రక్త పరీక్షలు, ఈసీజీ, 2డి ఇకో తదితర పరీక్షలు చేసి మందులను అందజేశారు. క్లబ్ మెంటార్ నటుకుల మోహన్, జోన్ చైర్మన్ డాక్టర్ బాడాన దేవభూషణరావు, సెక్రటరీ రామ్‌గోపాల్, వైస్ ప్రెసిడెంట్ డి.విష్ణుమూర్తి, ఎల్‌సీఐఎఫ్ కో-ఆర్డినేటర్ సీపాన రమేష్‌కుమార్, కామేష్, ఈశ్వరరావు, జి.ఎస్.కృష్ణ, జి.ఎస్.శ్యామ్, ఆంజనేయులు, భారతి లయన్స్ బ్లడ్ బ్యాంక్ మేనేజర్ సునీల్ వందన పాల్గొన్నారు.



రోగిని పరీక్షిస్తున్న డాక్టర్ సురేష్

వైఎస్సార్ బీమా తక్షణసాయం అందజేత

రణస్థలం: మండలంలోని రణస్థలం గ్రామానికి చెందిన దీపిల్లి ఆదినారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆ కుటుంబానికి వైఎస్సార్ బీమా తక్షణసాయం రూ.10 వేలను వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ బుధవారం అందజేశారు. జెడ్పీటీసీ సభ్యుడు టోంపల సీతారాం, రణస్థలం పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, పార్టీ మండల అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు, నాయకులు మహంతి చినరామునాయుడు, పిన్నింటి లక్ష్మంనాయుడు, కిల్లారి సన్యాసినాయుడు, బోనెల చంద్రశేఖర్, దన్నాన సత్యం, గొర్లె కోటి తదితరులు ఉన్నారు.



రూ.10 వేలు అందజేస్తున్న సాయికుమార్

ఉన్నత ఉద్యోగాలు సొంతం చేసుకోండి

- ఐఏసీ డైరెక్టర్ బీవీ రమణ


శ్రీకాకుళం న్యూకాలనీ: భయాన్ని వీడితే త్రివిధ దళాల్లో, సెంట్రల్ ఫోర్స్‌లో ఎన్నో ఉన్నత ఉద్యోగాలను సొంతం చేసుకోవచ్చని ఇండియన్ ఆర్మీ కాలింగ్ సంస్థ డైరెక్టర్ బీవీ రమణ అన్నారు. శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో స్థానిక ఇండియన్ ఆర్మీ కాలింగ్ సంస్థ ఆధ్వర్యంలో సైన్యంలో అధికారి హోదా ఉద్యోగాలపై బుధవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ఎక్కువ సంఖ్యలో సోల్జర్‌గా మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని ఆఫీసర్ క్యాడర్ ఉద్యోగాలు ఉన్నప్పటికీ.. సరైన అవగాహన లేక కింది స్థాయి ఉద్యోగాలకే యువత పరుగులు తీస్తున్నారని గుర్తుచేశారు. ఇంటర్ విద్యతో సైన్యంలో ఉన్నతాధికార ఉద్యోగాలు ఉన్నప్పటికీ వాటిపైన అవగాహన లేక కింది స్థాయి ఉద్యోగాలకు యువత మక్కువ చూపుతున్నారని గుర్తించిన ఇండియన్ ఆర్మీ కాలింగ్ తరఫున సైన్యంలో అధికార ఉద్యోగాలపై అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. మహిళలకు రక్షణ రంగంలో ఉన్న ఉద్యోగ అవకాశాలపై సుదీర్ఘంగా వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సుర్యచంద్రరావు, ఐఏసీ సంస్థ ప్రతినిధులు, లెక్చరర్లు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న బీవీ రమణ

అలరించిన నాదస్వర కచేరి, ప్రవచనాలు

అరసవల్లి: ధర్మప్రచార వారోత్సవాల్లో భాగంగా అరసవల్లి సూర్యనారాయణ స్వామి వారి ఆలయంలో బుధవారం సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఇందులో భాగంగా ఆలయ ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలో మంగళవాయిద్యకారులచే నాదస్వర కచేరి అద్భుతంగా నిర్వహించారు. అనంతరం పులఖండం శ్రీనివాసరావుచే పురాణ ప్రవచనాల కార్యక్రమం జరిగింది. నాగావళి నది పుట్టుక, బలరాముని ప్రయాణం, శివలింగాల ప్రతిష్ట, సూర్యనారాయణ స్వామి వారి ఆలయ విశిష్టత, వైభవంతో పాటు దానవీర శూర కర్ణుని ధర్మనిరతి, వామనుని గొప్పతనం తదితర అంశాలపై శ్రీనివాసరావు సుదీర్ఘంగా ప్రవచనం చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో వి.హరిసూర్యప్రకాష్ పాల్గొన్నారు.



నాదస్వర కచేరి చేస్తున్న వాయిద్యకారులు

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

లావేరు: మొక్కజొన్న పంటలో సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని పెద్దాపురం మొక్కజొన్న పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త సుజాత, కృషి విజ్ఞాన కేంద్రం కో-ఆర్డినేటర్ భాగ్యలక్ష్మి అన్నారు. ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విద్యాలయం, డాక్టరు రెడ్డీస్ ఫౌండేషన్, పెద్దాపురానికి చెందిన అఖిల భారత మొక్కజొన్న పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో లావేరు మండలం చినలింగాలవలసలో బుదవారం మొక్కజొన్న పంటలో కలుపు యాజమాన్యంపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తెగుళ్లు, నివారణ చర్యలను వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఏఎంసీ మాజీ డైరెక్టర్ లుకలాపు అప్పలనాయుడు, డాక్టర్ రెడ్డీస్ డిప్యూటీ మేనేజర్ ఆర్.హరిబాబు, ఎక్స్‌టెన్షన్ హెడ్ నీలవేణి, డివిజనల్ ఏరియా మేనేజర్ పి.తవిటినాయుడు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు మీసాల అప్పారావు, మాజీ సర్పంచ్‌లు గొర్లె రామినాయుడు, చిలకలపల్లి పరంధామయ్య, నాయకులు వాళ్లే పెదదాలినాయుడు, పతివాడ గురునాయుడు, జగ్గురోతు రాము, ఏరియా కమ్యూనిటీ ఫెసిలిటేటర్సు కృష్ణ, నారాయణరావు, గణేష్ పాల్గొన్నారు.



శిక్షణలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త సుజాత